




సోమవారం 27-4-2026 పేజీలు : 6

## షార్ట్ సర్క్యూట్‌తో ట్రాన్స్‌ఫార్మర్ దగ్ధం



### ఆర్టీసీ బస్సును ఢీకొన్న

# బోర్ వెల్ లారీ

- బస్సు ఎడమ బాగం ధ్వంసం
- ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

నర్సాపూర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):
నర్సాపూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. అదుపుతప్పిన బోర్ వెల్ లారీ ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. స్థానికుల కథనం ప్రకారం.. గజ్వేల్ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు సంగారెడ్డి నుండి గజ్వేల్ వైపు వెళ్తోంది. ఈ క్రమంలో బస్సు పట్టణంలోని ప్రయాణ ప్రాంగణానికి వచ్చే సమయంలో, హైదరాబాద్ వైపు నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న బోర్ వెల్ లారీ ఎదురుగా వచ్చి బస్సును ఢీకొట్టింది.

మిగతా 2లో...

# డీలిమిటేషన్ తెలంగాణలో 50 నుండి 60సీట్లు పెరుగుదల

-కాంగ్రెస్ పార్టీ అడ్డుపడడం శోచనీయం -మహిళా బిల్లును ముందుకు రాకుండా చేస్తున్న కాంగ్రెస్

- భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది



ప్రజా జ్యోతి రామాయంపేట ఏప్రిల్ 26:
ఆదివారం రోజున రామాయంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు అడ్డుకోవడం అనేది చాలా బాధాకరం దీన్ని భారతీయ జనతా పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అదేవిధంగా డిలిమిటేషన్ లో మన దక్షిణ భారతదేశానికి ఎటువంటి నష్టం జరగదని మొత్తం దేశం మొత్తంలో కూడా 50 శాతం సీట్లు పైన పెంచడానికి కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం ఒప్పుకున్నప్పటికీ అనవసరమైన రాద్ధాంతం చేసి డిలిమిటేషన్ ప్రక్రియను అడ్డుకోవడానికి భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు దేశాన్ని మోసం చేస్తున్నాయని మన తెలంగాణకు 10 నుంచి 12 వరకు పార్లమెంటు సీట్లు మరియు 60 నుంచి 70 ఎమ్మెల్యే సీట్లు పెరిగి 33 శాతం మహిళా రిజర్వేషన్ పేరిట సుమారుగా 65 మంది మహిళలు ఎమ్మెల్యేలుగా మన తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం ఉన్న ఉండేది

మిగతా 4లో...




### ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం

# వాసవి మాత

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 26 :
రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి ఉత్సవాలను మెదక్ కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు.ఆదివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వాసవి మాత జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ, జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి నాడు వాసవి మాతా జయంతి ఉత్సవాలను రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా వాసవి మాత జయంతిని జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల కులదేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు.

మిగతా 3లో...

# గ్రామ ప్రజల ఐక్యతే మల్కాపూర్‌కు ఆదర్శ గ్రామ గుర్తింపు

**సర్పంచ్ ఆంజనేయులు గౌడ్**





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 26:** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 398వ వారంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. రాక్ గార్డెన్ పరిసర ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేస్తూ ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. సిసి రోడ్లను శు భ్రపరచి గ్రామానికి కొత్త అందాన్ని తీసుకొచ్చారు.గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామని సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ప్రజల సహకారంతో మల్కాపూర్ ఆదర్శ గ్రామంగా నిలుస్తోందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, మాజీ సర్పంచ్ మహాదేవి నవీన్ యాదవ్, ఫ్యాక్స్ మాజీ డైరెక్టర్ గోపి, వార్డు సభ్యులు జిన్న కృష్ణ, వేణుగోపాల్, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నేడే బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం

**-భారీ హాజరుతో జెండా ఆవిష్కరణను విజయవంతం చేద్దాం**

**-బీఆర్ఎస్ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ చారి**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 26 :** సోమవారం జరగనున్న భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం.మన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలోని చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని బీఆర్ఎస్ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ చారి కోరారు. ఉదయం 10:00 గంటలకు నర్సాపూర్ చౌరస్తా, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని ఘన విజయం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# కౌడిపల్లి లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:** కౌడిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ అభయ రామాలయంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొడా శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో వాసవి శ్రీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు శ్రీ అభయ రామాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఆలయ పూజారి పనింద్ర శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొడా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ మన కులదైవం ఆడపడుచు గా ఆరాధించబడిన మాత వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి వాసవి శ్రీ కన్యకాపరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం అర్పించదగ్గ విషయమని అన్నారు. ఆర్యవైశ్యుల ఆర్థిక అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉడతా వెంకటేశం గుప్తా, నాయకులు ఉడుత మురళి గుప్తా, ఉడుత రాజు గుప్తా,నాల్ల వెంకటేశం గుప్తా, బచ్చు సంతోష్ గుప్తా, ఉడుత రవీందర్, ఉడుత శ్రీనివాస్ గుప్తా, బాలకిషన్ గుప్తా, సిద్దిరాములు గుప్తా, కాశెట్టి శ్రీనివాస్ గుప్తా, బాలరాజ్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, కుర్మా లక్ష్మణ్, చుక్కాపురం ప్రశాంత్ గుప్తా, నర్సింలు గుప్తా, శ్రీధర్ గుప్తా, సంగమేశ్వర్ గుప్తా, శేఖర్ గుప్తా, సంతోష్ గుప్తా, మురళి గుప్తా, లక్ష్మీనారాయణ గుప్తా, భూషణం గుప్తా, ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# షార్ట్ సర్క్యూట్‌తో ట్రాన్స్‌ఫార్మర్ దగ్ధం



**నర్సాపూర్ ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని పెద్ద చింతకుంట గేటు సమీపంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఆదివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ నుండి ఎగిసిపడిన నిప్పురవ్వలు ఇటీవల యంత్ర సహాయంతో వరి కోయగా మిగిలిన ఎండు కొయ్యలకు మంటలు వ్యాపించడంతో కొంతమేర పంట వ్యర్థాలు కాలిపోయాయి. ఫేజ్ న్యూట్రల్ వైర్లు అల్లుకొని మంటలు ఎగిసిపడటంతో ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ మీటర్ పూర్తిగా కాలిపోయినట్లు లైన్మెన్ ఆంజనేయులు తెలిపారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక వాహనం సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేసింది.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న బోర్ వెల్ లారీ

**- బస్సు ఎడమ బాగం ధ్వంసం- ప్రయాణికులకు తప్పిన ప్రమాదం**



**నర్సాపూర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** నర్సాపూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. అదుపుతప్పిన బోర్ వెల్ లారీ ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. స్థానికుల కథనం ప్రకారం.. గజ్వేల్ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు సంగారెడ్డి నుండి గజ్వేల్ వైపు వెళ్తోంది. ఈ క్రమంలో బస్సు పట్టణంలోని ప్రయాణ ప్రాంగణానికి వచ్చే సమయంలో, హైదరాబాద్ వైపు నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న బోర్ వెల్ లారీ ఎదురుగా వచ్చి బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి బస్సు ఎడమవైపు భాగం పూర్తిగా ధ్వంసమైంది. బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న ఓ మహిళకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. అదృష్టవశాత్తు ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పట్టణ నడిబొడ్డున ఈ ఘటన జరగడంతో ట్రాఫిక్ కొద్దిసేపు నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మాద్రి పృథ్వీరాజ్







**రామచంద్రపురం(ప్రజాజ్యోతి):** పటాన్‌చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీ డాక్యుమెంట్ రైటర్స్ షాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజలు, ప్రయాణికులు మరియు కార్మికుల కోసం చల్లని తాగునీరు అందించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సాయి రామ్ గుప్తను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్తి రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కిట్టు, శివ రెడ్డి, పాషా, ప్రవీణ్, చోటు, మధు, సాయి మరియు వీణ= యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు



అల్లాదుర్గం ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండల కేంద్రంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కంచరి నర్సింలు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో భజన కార్యక్రమాలు ఘనంగా జరిపారు.

## ఎల్లమ్మ దేవాలయానికి రూ. 1 లక్ష విరాళం అందజేసిన మాద్రి పృథ్వీరాజ్



రామచంద్రపురం(ప్రజాజ్యోతి): పటాన్‌చెరు నియోజకవర్గం, జెపి కాలనీ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు మరియు వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ శ్రీ మాద్రి పృథ్వీరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం పృథ్వీరాజ్ గారు తన వంతు సహాయంగా రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయల) విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యతను మరియు ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే కేంద్రాలుగా దేవాలయాలు నిలుస్తాయని కొనియాడారు. స్థానిక ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ అధ్యక్షులు సంతోష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, నరేష్, సంతోష్‌తో పాటు కాలనీకి చెందిన పలువురు నాయకులు, పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్



శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 26: శివ్వంపేట మండలం లచ్చిరెడ్డి గూడెం కు చెందిన కంచుగట్ల లచ్చయ్య ఆకస్మికంగా మరణించడం జరిగింది,విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్,వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లచ్చయ్య కుటుంబానికి నగదు రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,అండగాఉంటామనిహామీఇచ్చారు. స్థానిక నాయకులు,గ్రామస్తులు వారి వెంట ఉన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థంగా దేవాలయానికి 51,000 రూపాయలు విరాళం

**-కుమారుడు దప్పు అనంతయ్య**



కొండాపూర్ ప్రజా జ్యోతి : మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఓ మనసును తాకే సంఘటన చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన దప్పు రత్నం జ్ఞాపకార్థంగా, ఆయన కుమారుడు దప్పు అనంతయ్య తమ గ్రామంలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర దేవాలయానికి 51,000/- రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అనంతయ్య సేవాభావాన్ని ప్రశంసిస్తూ, రత్నయ్య జ్ఞాపకాన్ని నిలుపుకునే విధంగా చేసిన ఈ దానం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి ఈ విరాళం ఎంతో ఉపయోగపడుతుందని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు, సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# పేద,మధ్యతరగతి ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-సొంతింటి కల సహకారానికి ప్రభుత్వం 5 లక్షల ఆర్థిక సాయం**

**-ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం సందర్భంగా సర్పంచ్ సునీతా మహిపాల్**



అందోలు ఏప్రిల్26, (ప్రజా జ్యోతి): పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని సర్పంచ్ సునిత మహిపాల్ అన్నారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు చెక్రాల వెంకయ్య పద్మమ్మ ల గృహప్రవేశ వేడుకల్లో ఆదివారం సర్పంచ్ సునీత మహిపాల్ పాల్గొన్నారు. నాయకులు వెంకటరెడ్డి, రమేష్ గౌడ్, వీరన్న, క్రిష్ణ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీతా మహిపాల్ మాట్లాడుతూ.. సొంతింటి కల సహకారం చేసుకోవాలని ఆశపడే పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఎటువంటి కోతలు లేకుండా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా నాలుగు దశల్లో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందిస్తుందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్ద పీట ఉంటుందని అన్నారు. మొదట్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ముందుకు రాలేదని, కానీ నిధుల విడుదలలో వేగం.. పారదర్శకత.. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకపోవడం చేత ప్రస్తుతం ఎక్కువ మంది ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మొగ్గు చూపుతున్నార్నారు. కార్యక్రమంలో అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి బాలయ్య, ఉప సర్పంచ్ పెంటయ్య, నాయకులు దుర్గన్న, ఈశ్వర్, ప్రభు, మొగులయ్య, మోహన్, నర్సింలు, సత్తయ్య, దుర్గయ్య, రాజు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 26 : రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి ఉత్సవాలను మెదక్ కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వాసవి మాత జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ, జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి నాడు వాసవి మాతా జయంతి ఉత్సవాలను రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా వాసవి మాత జయంతిని జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల కులదేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రపాల్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లెర్ల రవీందర్, ప్రధాన కార్యదర్శి బుక్క అశోక్,కోశాధికారి మరుమల్ల అశోక్ ఆర్యవైశ్య సంఘం ఉత్సవ కమిటీ చైర్మన్ రాయ కంటి నాగరాజు, ఆర్యవైశ్య సంఘం మేడం బాలకృష్ణ, రాగి అశోక్, పట్టణ కార్యదర్శి బచ్చు పార్థివనాథ్, ఉప్పల శ్రీకాంత్,కోవూరి శ్రీనివాస్,షిర్నా రాజేశ్వర్,ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రపాల్,వుట్కూరి వీరేశం,కౌన్సిలర్ శివరామకృష్ణ, కొండా శ్రీనివాస్,పురం వెంకట నారాయణకొమ్మ వెంకటేష్,బజ్జూరి బిక్షపతి, మురళి,పొగాకు రామకృష్ణ వనజ, సుష్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# డీలిమిటేషన్ తెలంగాణలో 50 నుండి 60సీట్లు పెరుగుదల

**-కాంగ్రెస్ పార్టీ అడ్డుపడడం శోచనీయం -మహిళా బిల్లును ముందుకు రాకుండా చేస్తున్న కాంగ్రెస్**

**- భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది**



**ప్రజా జ్యోతి రామాయంపేట ఏప్రిల్ 26:** ఆదివారం రోజున రామాయంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వాళ్దాస్ మల్లేష్ గౌడ్ గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు అడ్డుకోవడం అనేది చాలా బాధాకరం దీన్ని భారతీయ జనతా పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అదేవిధంగా డిలిమిటేషన్ లో మన దక్షిణ భారతదేశానికి ఎటువంటి నష్టం జరగదని మొత్తం దేశం మొత్తంలో కూడా 50 శాతం సీట్లు పైన పెంచడానికి కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం ఒప్పుకున్నప్పటికీ అనవసరమైన రాద్ధాంతం చేసి డిలిమిటేషన్ ప్రక్రియను అడ్డుకోవడానికి భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు దేశాన్ని మోసం చేస్తున్నాయని మన తెలంగాణకు 10 నుంచి 12 వరకు పార్లమెంటు సీట్లు మరియు 60 నుంచి 70 ఎమ్మెల్యే సీట్లు పెరిగి 33 శాతం మహిళా రిజర్వేషన్ పేరిట సుమారుగా 65 మంది మహిళలు ఎమ్మెల్యేలుగా మన తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం ఉన్న ఉండేది దాన్ని అడ్డుకొని మహిళలోకాన్ని మోసం చేశారని రాబోయే రోజులలో మహిళలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని వాళ్ళదాస్ మల్లేశం గౌడ్ అన్నారు. ఈ డిలిమిటేషన్ ప్రక్రియ మళ్ళీ జరుగుతుందని రాబోయే పార్లమెంటు సమావేశాల్లో మహిళా బిల్లును మరియు డీలిమిటేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని అప్పుడు కచ్చితంగా బిల్లు పాస్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ డీలిమిటేషన్ ద్వారా మెదక్ జిల్లాలో రెండు నుంచి మూడు అసెంబ్లీ సీట్లు ఏర్పడతాయని ఆయన అన్నారు. రెండు గాని మూడు గాని ఏర్పడిన మన మెదక్ జిల్లాలో భారతీయ జనతా పార్టీగా జిల్లాలోనే మొదటి ప్రాధాన్యతగా రామాయంపేట నియోజకవర్గాన్ని ఏర్పాటుకు మేము కట్టుబడి ఉన్నామని ఎట్టి పరిస్థితుల్లో మెదక్ జిల్లాలో నియోజకవర్గాలు ఏర్పడితే మొదటి ప్రాధాన్యత రామాయంపేటకు ఇస్తామని రామాంపేట ను నియోజకవర్గం చేసే బాధ్యత మాదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. గతంలో ఉండా రామాయంపేట నియోజకవర్గాన్ని పునర్ నియామకం కోసం తిరిగి రామాయంపేట ను నియోజకవర్గం గా ఏర్పాటు చేయుట కోసం భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని మెదక్ జిల్లా అధ్యక్షుడు వాళ్దాస్ మల్లేష్ గౌడ్ గారు చెప్పారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు 420 ఇచ్చి ప్రజలను మోసం చేసేదని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తద్వారా డబ్బులు ఇంజన్ సర్కారు ఏర్పడి తెలంగాణను ఇంకా అభివృద్ధి పథంలోనికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో రైతాంగాన్ని విద్యార్థులను ఉద్యోగస్తులను అందరిని కూడా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ఆ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టారని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా అనేక అవకతవకలకు పాల్పడుతుందని అవినీతిలో కూరుకుపోయిందని ప్రజలను మోసం చేస్తుందని ఆర్టీసీ కార్మికుల ఋతువులు తగులుతుందని ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడానికే ఈ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని వీరా మీద ఇచ్చిన పెన్షన్ ఇప్పటివరకు అతిగతి లేదని రైతుబంధు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని. ఆయన దుయ్యబట్టారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ప్రజలను మోసం చేస్తుందని ఇచ్చిన ఒక్క ఏ ఒక్క ఆమెను కూడా అమలు చేయలేదని ఈ ప్రభుత్వం కచ్చితంగా మూల్యం చెల్లిస్తుందని రాబోయే రోజులలో ఈ ప్రభుత్వానికి మహిళలు ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం బొంద పెడతారని జిల్లా అధ్యక్షుడు వాలిదేస్ మల్లేశం గారు అన్నారు. రాబోయే రోజులలో భారతీయ జనతా పార్టీని ఆదరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి మండల అధ్యక్షులు నవీన్ భారతీయ జనతా పార్టీ సర్పంచులు బక్కయ్య గారి యాదగిరి ఆకుల రమేష్ పట్టణ నాయకులు పబ్బ సత్యనారాయణ అక్కన్నపేట మాజీ ఎంపీటీసీ వెలుమల సిద్ధరాములు పట్టణ నాయకులు అనిల్ కటిక కార్తిక్ మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్ పట్టణ నాయకులు రమణ భానుచందర్ నాగరాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ బాధ్యతల స్వీకారం

**సంక్షేమ పథకాలే ప్రాధాన్యత అని వెల్లడి**



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :"రాష్ట్రంలో పాలనాపరమైన సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ప్రావీణ్యను రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బి) ప్రత్యేక కార్యదర్శిగా పంపింది. ఆమె స్థానంలో నారాయణపేట నుంచి వచ్చిన ప్రతీక్ జైన్, జిల్లా అభివృద్ధి బాధ్యతలను భుజానకెత్తుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయనకు ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతానని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే తన ప్రాధాన్యత అని పేర్కొన్నారు."

# గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**- ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం**

**కార్యక్రమంలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:** శివ్వంపేట మండలం పాంబండ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్యం,సరైన పోషణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని తెలిపారు. తల్లి,శిశు ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయనిపేర్కొన్నారు. అనంతరంపాంబండ,ఉసిరికపల్లి,లోౖ గామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా కృషి కొనసాగిస్తామని ఆవుల రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమత వేణుగోపాల్ రెడ్డి, మాధవరెడ్డి,సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కొన్ని ఏళ్లు గడుస్తున్నా తీరని కష్టాలు గుడ్డి కన్నా మెల్ల అన్నట్టు ఉన్న రోడ్డును తవ్వి కష్టాలు పాలు చేసిన నాయకుల లేక కాంట్రాక్టర్ల ఎవరు బాధ్యులు



**కల్హే ర్. 26.ఏప్రిల్. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండల కేంద్రం నుంచి జిల్లా సరిహద్దు. కామారెడ్డి జిల్లాలోని పిట్లం వరకు గత కొన్ని సంవత్సరాల నుంచి కేవలం పత్రికలకు ప్రకటనలు మాత్రమే అందిస్తున్న ఆనాటి టిఆర్ఎస్ పాలకులు నేటికీ కళవిహీనమై ఎన్నో ప్రమాదాలకు గురై మరమ్మతకు నోచని ఎన్నోసార్లు ఇక్కడి ప్రజలు ప్రజా నాయకులకు మరియు ప్రభుత్వ అధికారులకు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లే కష్టాలు కడతీరలేదు కారణం ఎవరు ప్రజల అనుభవిస్తున్న వార! మాట ఇచ్చి తప్పుతున్న ప్రజానాయకుల! లేక పనులు చేపడతామని వెనుకకు మరలుతున్న కాంట్రాక్టర్ల! కారణం ఎవరు! కష్టాలు కేవలం అనుభవిస్తున్న వారు ప్రజలు." మహారాజా వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రస్తుతం నరకప్రాయంగా మారింది. రోడ్డు నిర్మాణం కోసం ఏళ్ళ క్రితం కంకర వేసి వదిలేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మరమ్మతుల కోసం కంకర వేసి సంవత్సరాలు గడుస్తున్నా, తారు రోడ్డు వేయడంలో అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కావున సరిహద్దు గ్రామ వాళ్ళు ఈ మూల స్తంభమైన మండల కేంద్రం నుంచి రోడ్డు మరమ్మత్తులు వేణువెంటనే ప్రజా సౌకర్యం కలిగించాలని ప్రజలు సవినయముగా రెండు జిల్లాలను సరిహద్దు నాయకులకు కోరుచున్నారు.

# డీజిల్ కొరతపై సీపీఐ ఆందోళన



మరిపెడ,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):మరిపెడ మండల కేంద్రంలో డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చింది.స్థానిక పెట్రోల్ బంకుల్లో డీజిల్ అందుబాటులోలేక ప్రజలు,రైతులు,వాహనదారులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ పరిస్థితిపై సీపీఐ జిల్లా సమితి నాయకులు ఎం.డి. అబ్దుల్ రషీద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.డీజిల్ కొరత కారణంగా ట్రాక్టర్లు, ఆటోలు నిలిచిపోతుండగా వ్యవసాయ పనులుతీవ్రంగాప్రభావితమవుతున్నాయి.సాగు పనులకు అవసరమైన యంత్రాలను వినియోగించలేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పెరిగిన ఖర్చులతో ఇబ్బంది పడుతున్న రైతాంగం ఈ కొరతతో మరింత నష్టాల్లోకి నెట్టబడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో తగినంత డీజిల్ నిల్వలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.డీజిల్ కొరత ప్రభావం రవాణా రంగంపైనా తీవ్రంగా పడుతోంది.సరుకు రవాణా ఆలస్యమవడంతో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రయాణాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను అధికారులు పట్టించుకోకపోతే ప్రజా జీవనం మరింత అస్తవ్యస్తం అయ్యే ప్రమాదం ఉందని సీపీఐ హెచ్చరించింది.

# మహబూబాబాద్ జిల్లా పోటో

# రైటప్01,బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ వెంకన్న

## నూతన ఎస్ఐగా వెంకన్న బాధ్యతల స్వీకరణ



నర్సింహులపేట,ఏప్రిల్26(ప్రజా జ్యోతి ): మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల ఎస్ఐగా బానోత్ వెంకన్న ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని,అసాంఘిక కార్యక్రమాలు అక్రమ ఇసుక రవాణా,గంజాయి,నల్ల బెల్లం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ పనిచేసిన ఎస్ఐ మాలోత్ సురేష్ జిల్లా పోలీస్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

# వేసవి క్రీడా శిబిరాల నిర్వహణ అభినందనీయం

## ఎస్ఐ మాలోత్ సురేష్



నర్సింహులపేట,ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి ):వేసవి ఉచిత క్రీడా శిబిరాల నిర్వహణ అభినందనీయం అని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ అన్నారు.ఆదివారం మండలంలోని జయపురం గ్రామంలో ఉచిత వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని దాతలు వంగాల ప్రవీణ్ రెడ్డి,విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు,కోచ్ నెలకుర్తి వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను ఎస్ఐ మాలోత్ సురేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు వేసవి సెలవులు వచ్చాయంటే డిజిటల్ ఉపకరణాలతోనే ఎక్కువ కాలం వెలదీస్తారని వాటికి బదులుగా ఆటలతో శిక్షణ తీసుకుంటే శారీరక ఆరోగ్యం పెరగడంతో పాటు ఆటల్లోనూ రాణిస్తారని,విద్యార్థుల తల్లిదండ్రులు ఉచిత శిక్షణ శిబిరాల్లో చేర్పి ఆటల్లో శిక్షణ ఇస్తే పిల్లలు క్రీడల్లో ప్రతిభ చూపుతారని అన్నారు.ఈ శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జయపురం అంటేనే క్రీడలకు పుట్టినిల్లని ఉచిత శిక్షణ శిబిరాల నిర్వాహకులను కోచ్ నెలకుర్తి వీరారెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో నెలకుర్తి అశోక్ రెడ్డి,విశ్రాంత పోలీస్ ఉద్యోగి నెలకుర్తి కృష్ణారెడ్డి,గ్రామస్తులు రావుల శీను,నెలకుర్తి నరసింహారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు వెంకన్న తదితరులు ఉన్నారు.

# వేసవిలో అప్రమత్తంగా ఉందాం - ప్రమాదాలను నివారిద్దాం

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పిలుపు



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ -- రైతులు అప్రమత్తంగా ఉండాలి. గడ్డి వాములు, ఎండిన పంట అవశేషాల దగ్గర అత్యవసర నీటి తొట్లు ఏర్పాటు చేసుకోవాలి.వేసవిలో చెరువులు, కుంటల వద్ద ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి.ఈతకు వెళ్లేటప్పుడు అప్రమత్తత అవసరం -- నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారి తీస్తుంది.అప్రమత్తతే ప్రాణ రక్షణ -- ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ మీతోనే సంగారెడ్డి జిల్లా పోలీసు.. వేసవికాలంలో పాటించాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పొలాల వద్ద గడ్డి వాములు, ఎండిన పంట అవశేషాలు ఉన్న ప్రాంతాల్లో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని అన్నారు. రైతులు తమ పొలాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, గడ్డి వాములు మరియు పొలాల సమీపంలో అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా నీటి తొట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎండిన గడ్డి దగ్గర మంటలు వేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇళ్ల వద్ద వంటలు చేసి, పొయ్యిని పూర్తిగా ఆర్పకుండా పనులకు వెళ్లడం వల్ల గాలికి మళ్లీ మంటలు చెలరేగి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఎండాకాలం అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రాత్రి వేళలలో ఇళ్ల బయట లేదా మేడలపై నిద్రించే పరిస్థితులు ఉంటాయని, ఈ సమయంలో దొంగలు అవకాశాన్ని ఉపయోగించుకునే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి కాలంలో చెరువులు, కుంటల వద్ద ఈతకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా యువత మరియు చిన్నపిల్లలు అప్రమత్తంగా ఉండాలని, ఈతకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా పెద్దల పర్యవేక్షణలోనే వెళ్లాలని, లోతు తెలియని ప్రాంతాల్లో ఈతకు వెళ్లడం చాలా ప్రమాదకరమని అన్నారు. మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం పూర్తిగా నిషేధమని, చెరువులు, కుంటల వద్ద నిర్లక్ష్యంగా ప్రవర్తించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే 100 లేదా 112 నంబర్లకు లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 కు సమాచారం అందించాలని సూచించారు. **గత సంవత్సరం వేసవికాలంలో జిల్లా గణాంకాలు:** అగ్ని ప్రమాదాలు:7దొంగతనాలు:50చెరువుల వద్ద ప్రమాదాలు: 23

# ఎండాకాలంలో అగ్ని సంభవించే వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలి

## -గడ్డి వాములు, ఎండిన పంట అవశేషాల దగ్గర అత్యవసర నీటి తొట్లు ఏర్పాటు చేసుకోవాలి

## -వేసవిలో చెరువులు, కుంటల వద్ద ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

## -ఈతకు వెళ్లేటప్పుడు అప్రమత్తత అవసరం -- నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారి తీస్తుంది-అప్రమత్తతే ప్రాణ రక్షణ- కొండాపూర్ సిఐ సుమన్ కుమార్




కొండాపూర్ ప్రజా జ్యోతి : ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కొండాపూర్ సిఐ సుమంత్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామీణ పొలాల వద్ద గడ్డి వాములు, ఎండిన పంట అవశేషాలు ఉన్న ప్రాంతాల్లో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని అన్నారు. రైతులు తమ పొలాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, గడ్డి వాములు మరియు పొలాల సమీపంలో అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా నీటి తొట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎండిన గడ్డి దగ్గర మంటలు వేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇళ్ల వద్ద వంటలు చేసి, పొయ్యిని పూర్తిగా ఆర్పకుండా పనులకు వెళ్లడం వల్ల గాలికి మళ్లీ మంటలు చెలరేగి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఎండాకాలం అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రాత్రి వేళలలో ఇళ్ల బయట లేదా మేడలపై నిద్రించే పరిస్థితులు ఉంటాయని, ఈ సమయంలో దొంగలు అవకాశాన్ని ఉపయోగించుకునే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి కాలంలో చెరువులు, కుంటల వద్ద ఈతకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా యువత మరియు చిన్నపిల్లలు అప్రమత్తంగా ఉండాలని, ఈతకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా పెద్దల పర్యవేక్షణలోనే వెళ్లాలని, లోతు తెలియని ప్రాంతాల్లో ఈతకు వెళ్లడం చాలా ప్రమాదకరమని అన్నారు. మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం పూర్తిగా నిషేధమని, చెరువులు, కుంటల వద్ద నిర్లక్ష్యంగా ప్రవర్తించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే 100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

# శివ్వంపేట మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 26: శివ్వంపేటమండలంలోని కొంతాన్‌పల్లి,పోతుల బొగుడ,ఉసిరికపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ సీఈఓ మధు యాదవ్, మాజీ శివ్వంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం ద్వారా న్యాయమైన ధర లభించేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవరెడ్డి,లక్ష్మీకాంతమ్మరావు,తాజా మాజీ పిఎసిఎస్‌వైస్‌చైర్మన్‌వేణుగోపాల్‌రెడ్డి,గజేంద్రుడునర్సింలు,నర్సింల ు,ఆంజనేయులు,సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,రైతులు,నాయకులు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో పాడి జంతువులైన ఆవులు బర్రెలు, మేకలను రక్షణ కొరకు అనువైన మార్గాలు

### పాడి రైతులు ప్రభుత్వ పశు వైద్య డాక్టర్ యొక్క సలహాలు సూచనలు కచ్చితంగా పాటించాలి


పాలు పితుకుతున్న రైతు (ఇన్‌సెట్‌లో) డాక్టర్ సత్యప్రసాద్



**కల్వ్ ర్. 26.ఏప్రిల్. ప్రజా జ్యోతిః** వేసవికాలం ఎండా వడదెబ్బతో తట్టుకోవడానికి పశువులకు కావాల్సిన సూచనలు సలహాలు పశు వైద్య అధికారుల ద్వారా తెలుసుకోవాలి. వేసవికాలంలో ఎండ వడదెబ్బ నుంచి కాపాడుకోవడానికి పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నీడ, చల్లని నీరు, వెంటిలేషన్‌లు అవసరం. వాటి శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి స్ప్రింక్లర్లు లేదా చల్లని నీటితో చల్లబరచడం ముఖ్యం.

**సంరక్షణ పద్ధతులు** ః చెట్ల నీడలో లేదా వెంటిలేటెడ్ షెడ్‌లలో ఉంచండి; పైన తాటాకులు లేదా ఎండుగడ్డి వేయండి. ఫ్యాన్లు, స్ప్రేలతో శరీరాన్ని చల్లబరచండి; ఎండదెబ్బ తగిలితే గ్లూకోజ్ సెలైన్ ఇవ్వండి. పరిశుభ్రత పాటించి, మలాలు తొలగించండి; బర్రెలకు నీటి చెరువులు అందించండి.

**వ్యాధి నివారణ** ః ఎండాకాల వ్యాధులైన హీట్ స్ట్రెస్, ఫ్లైలు, పరానిటీల నుంచి రక్షించడానికి టీకాలు వేయించండి, ఇన్‌సెక్టిసైడ్లు వాడండిపరిశుభ్ర నీరు, ఆహారం ఇవ్వడం వల్ల డీహైడ్రేషన్, ఊపిరితిత్తుల వ్యాధులు తగ్గుతాయి. ఏగు రంధ్ర వ్యాధి (పింక్ఐ) వంటివి నివారించడానికి మలాలు తీసుకోవడం, డీవార్మింగ్ చేయించండి.

**నీటి అవసరాలు** ః ఆవు/బర్రెలకు రోజుకు 40-50 లీటర్లు లేదా బరువు కొడి 100 పౌండ్లకు 2 గ్యాలన్లు చల్లని, పరిశుభ్ర నీరు అందించండి. మేకలకు సరిపడా నీరు ఇవ్వండి; పాడి జంతువులకు మట్టి తొట్టి లో నీరు ఉంచండి. ఎప్పుడూ షెడ్‌లో నీరు ఉంచి, తరచూ రిఫిల్ చేయండి.

**ఆహార సమాచారం** ః పచ్చి మేత (ఎక్కువ తేమతో) ప్రాధాన్యం; ఎండుగడ్డి తగ్గించండి; మాగుడుగడ్డి (యూరియాతో) 10-12 కేజీలు ఇవ్వవచ్చు. దాణాలు (మొక్కజొన్న, శనగలు, ఖనిజాలు) మిశ్రమంగా ఇవ్వండి; పాడి జంతువులకు పండ్లు, కూరగాయలు (తొగరి, కూరకాయ) ఇవ్వండి. రాత్రి మేత ఇవ్వడం మంచిది; పోషకాలు సమతుల్యం చేయండి. ఎండాకాలంలో పాడి పశువులకు హీట్ స్ట్రెస్ (వేడి ఒత్తిడి), డీహైడ్రేషన్ (నీరు లేకపోవడం), పరాన్నజీవుల వ్యాధులు (చెమటలు, ఈగలు), జీర్ణవ్యాధులు ఎక్కువగా వస్తాయి. ప్రధాన వ్యాధులుహీట్ స్ట్రెస్: అధిక వేడితో శ్వాస ఆడకపోవడం, రొప్పుట, ఆకలి తగ్గడం, గర్భస్రావాలు; మేకలు, ఆవుల్లో తీవ్రం. డీహైడ్రేషన్ జీర్ణవ్యాధులు: మురికి నీరు తాగడంతో పారాట్, డయేరియా; రోగనిరోధక శక్తి తగ్గుతుంది. పరాన్నజీవులు: ఈగలు, చెమటల వల్ల పొట్ట గాయాలు, బ్లడ్ పారాసైట్స్ (అనాప్లాస్మోసిస్); ఎండుగడ్డి మలాల్లో వ్యాప్తి.


**నివారణ చర్యలు** ః చల్లని నీరు, నీడ, వెంటిలేషన్ ఇవ్వండి; ఇన్‌సెక్ట్ రిపెలెంట్లు వాడండి. టీకాలు, డీవార్మింగ్ సకాలంలో చేయించండి; పరిశుభ్రత పాటించండి. ఎండాకాలంలో పాడి పశువులకు వ్యాధుల నివారణకు పరిశుభ్రత, టీకాలు, పోషణ ముఖ్యం. హీట్ స్ట్రెస్, పరాన్నజీవులు, జీర్ణవ్యాధులను ముందుగానే అరికట్టవచ్చు.

**ప్రధాన నివారణ చర్యలు** ః టీకాలు ఒ డీవార్మింగ్: వ్యాధి నిరోధక టీకాలు (హీట్ స్ట్రెస్, అనాప్లాస్మోసిస్) సకాలంలో వేయించండి; అంతర/బాహ్య పరాన్నజీవులకు మందులు (ఇమిడాకార్బ్) పిచికారి చేయండి. పరిశుభ్రత: షెడ్‌లు, మేత పాత్రలు రోజూ కడగండి; బ్యుటాక్స్ (3-4 ఎమ్మెల్/లీటర్) పిచికారి చేసి ఈగలు, చెమటలను తగ్గించండి. నీరు ఒ నీడ: చల్లని, పరిశుభ్ర నీరు రోజూ 40-50 లీటర్లు అందించండి; ఫ్యాన్లు, స్ప్రింక్లర్లతో ఉష్ణోగ్రత తగ్గించండి. ఆహార చికిత్స సూచనలుపచ్చిగడ్డి, తడి దాణాలు, మినరల్ మిక్చర్ ఇవ్వండి; రోగ లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యుడిని సంప్రదించండి.

**వడదెబ్బ తగిలితే ఐస్, స్లైన్ ఇవ్వండి;** ఉదయం-సాయంత్రం మేత ఇవ్వండి. ఎండాకాలంలో పాడిగగేదెలకు, ఆవులకు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి, ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో తప్పనిసరి. ఉదయం 6-10 గంటలు, సాయంత్రం 4-7 గంటల మధ్య తాగునీరు లభ్యం చేయడం ఉత్తమం నీటి మొత్తంప్రతి పశువుకు రోజుకు 60-80 లీటర్లు అవసరం, సంకరజాతి ఆవులకు 75-80 లీటర్లు . గేదెలు ఎక్కువగా తాగుతాయి, కాబట్టి చల్లని, పరిశుభ్ర నీరు ఇవ్వాలి .మంచి సమయాలుఉదయం పూట (సూర్యోదయానికి తర్వాత తక్కువ వేడికి): పచ్చి గడ్డి తర్వాత నీరు. మధ్యాహ్నం (11 గంటలు-3 గంటలు): ఎండలో డీహైడ్రేషన్ నివారణకు తప్పనిసరి .సాయంత్రం (5 గంటల తర్వాత): ఎండుగడ్డి తర్వాత, రాత్రి పూట కూడా అందించాలి .గేదెలను రోజు 2-3 సార్లు చల్లని నీటితో కడగాలి, దాణాలో నీరు కలిపి ఇవ్వాలి .వేసవిలో పశువులకు ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా, పచ్చి గడ్డి ఎక్కువగా ఇవ్వాలి. జీర్ణక్రియ మందగించే ఉష్ణోగ్రతల వల్ల పిండి పదార్థాలు, దాణా నీటితో కలిపి అందించడం మంచిది .

**మేత రకాలు** ః పచ్చిగడ్డి: ఉదయం పగటిపూట ఇవ్వాలి, శరీర ఉష్ణోగ్రత తగ్గించి నీటి అవసరాన్ని తీరుస్తుంది .ఎండుగడ్డి: మాగుడు గడ్డి సమృద్ధిగా ఉంటే రాత్రి వేళల్లో మేపాలి. దాణా పద్ధతిఅధిక పాలిచ్చే పశువులకు దాణాను నీటితో కలిపి ఇవ్వాలి, తెల్లవారుజాము, సాయంత్రం చల్లారే వేళల్లో రెండుసార్లు . ఖనిజాలు, విటమిన్లు (ఏ , డి 3, ఈ ) అధికంగా ఇవ్వాలి; గంజి, జావ వంటి సులభ ఆహారాలు కూడా ఉపయోగపడతాయి .ఎండాకాలం పశువుల పాల దిగుబడిని గణనీయంగా తగ్గిస్తుంది, సగటున 20-30% వరకు పడిపోతుంది. అధిక

**ఉష్ణోగ్రతలుః** డీహైడ్రేషన్, ఆహారం తక్కువ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మందగించి పాల ఉత్పత్తి తగ్గుతుంది .ప్రభావ కారణాలుఉష్ణోగ్రత పెరిగినప్పుడు పశువులు నీరసంగా మారి, గడ్డి తక్కువ మెందుకుంటాయి; దీనివల్ల పోషకాల లోపం వస్తుంది .పాలలో వెన్న శాతం కూడా 0.5-1% తగ్గుతుంది, ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో .నష్టాలువేసవిలో మార్చి-జూలై మధ్య రైతులు తీవ్ర నష్టాలు సహుతారు, పచ్చిగడ్డి కొరతతో పునరుత్పత్తి సామర్థ్యం కూడా పడిపోతుంది. సరైన సంరక్షణతో ఈ ప్రభావాన్ని తగ్గించవచ్చు .పాడి పశువుల ఎండాకాల షెడ్లు తూర్పు-పడమర దిశలో నిర్మించాలి, ఓపెన్ సైడెడ్ డిజైన్‌తో గాలి ప్రసరణకు అవకాశం ఉండాలి. షెడ్ ఎత్తు 12-15 అడుగులు, పైకప్పు మెటల్ షీట్స్‌తో చల్లని రంగుల్లో, నేల చదును నేలపైనే ఏర్పాటు చేయాలి షెడ్ డిజైన్ లక్షణాలుపైకప్పు మొత్తం 40-50 చదరపు అడుగులు కవర్ చేస్తూ, పశువుల మధ్య 4-5 అడుగుల దూరం ఉంచాలి; షెవర్స్, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసి తడిపించాలి. గొనేన/వరదాలు రెండు వైపులా కట్టి, పశువులను చల్లారిని నీటితో కడగాలి; ఎండలో బయటకు తీయకుండా కోట్టల్లోనే ఉంచాలి .రక్షణ పద్ధతులుఅధిక వేడికి వడదెబ్బ నివారణకు నీడ, చల్లని నీరు, గాలి ప్రవాహం తప్పనిసరి; షెడ్‌లో కిక్కిరిసి రాకుండా చూడాలి . ఇలాంటి షెడ్‌లు పాల దిగుబడిని కాపాడుతాయి . కావున ప్రతి ఒక్క పాడి రైతు తమ పశువులను కాపాడకపోవడానికి సమీప పశు వైద్య అధికారుల సంప్రదించి వాటికి కావాల్సిన పరికరాలు ఆరోగ్యానికి కావాల్సిన మందులపై పూర్తి అవగాహన కలగాలని కలిగించుకోవాలని మరియు స్థానిక ప్రభుత్వ వ్యవసాయ అధికారుల ద్వారా వాటికి కావాల్సిన పశుగ్రాసాన్ని పండించడానికి అనువైన గ్రాస విత్తనాలు ఎంచుకొని పండించుకోవాలని సూచనలు చేస్తున్నారు ఏదేమైనా రైతులు తమ పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకొని అభివృద్ధి పథకాలను నడవాలని ప్రతి ఒక్కరు కోరుచున్నారు.




## మరిపెడలో జనగణన 2027 స్వీయ గణన కార్యక్రమానికి శ్రీకారం



**మరిపెడ,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):** మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం భారత జనగణన 2027 తెలంగాణలో జనాభా లెక్కలు స్వీయ గణన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ..జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమని,ప్రతి ఒక్కరు స్వీయ గణనలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా సమగ్ర డేటా సేకరణ జరిగి,ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు మెరుగు రాము,మాండన్ కాంతమ్మ కరణ్ సింగ్, గుగులోత్ నీలా లచ్చిరాం,తిరుపతి, జియో రమేష్,పానుగోతు రాములు, బేబీ రవి,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి జయంతి ఉత్సవాలు





**కేసముద్రం,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** కేసముద్రం స్థానిక శ్రీ సీతారామ మందిరము లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 47వ వార్షిక శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు ఆలయ కమిటి బాధ్యులు బిజ్జాల ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసిప్రారంభించారు.
కేసముద్రం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తొనుపునూరి వెంకటేశ్వర్లు (గిరిగిరి) పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాన్ని నిర్వహించడం ఆర్యవైశ్యలందకి చాలా గర్వకారణమని తెలిపారు . ఈ గుర్తింపు కు కారణమైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి,మన ప్రాంత అభివృద్ధి ప్రదాత ఎంపీ వేం నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నిర్వహించినసామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి జయింతి పురస్కరించుకుని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ మిత్రమండలి అధ్యక్షులు మంచన శ్రీనివాస్,వోలం బుచ్చిలింగం,వోలం గోవర్ధన గిరి,మాడిశెట్టి మోహన్ రావు శ్రీ వాసవి మిత్రమండలి బాధ్యులు మదూరి దినేష్ , వోమ సంతోష్, బచ్చులక్ష్మినారాయణ, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.